

ప్రజా న్యూస్

— నెటవర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 172,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,ఆదివారం , తేదీ : 25-10-2026

సీఎం విజయ్ కీలక నిర్ణయం..

ప్రశంసించిన కేంద్రం!



- తమిళనాడు సీఎం విజయ్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి ప్రశంసలు
- చెన్నై విమానాశ్రయంలో ఏటీఎఫ్ వ్యాట్ 29 నుంచి 16 శాతానికి తగ్గింపు
- ఇతర విమానాశ్రయాల్లో వ్యాట్ 29 శాతం నుంచి ఒక శాతానికి తగ్గింపు
- నవంబర్ 1 నుంచి 2027 అక్టోబర్ 31 వరకు రాయితీ అమలు

ఢిల్లీ మెట్రో రైలులో ప్రభుత్వాన్ని

ప్రశ్నించే పోస్టర్లు కలకలం..

- దేశంలో వచ్చిన మార్పుల గురించి తొమ్మిది వాదనలను కూడా అవి జాబితా చేశాయని ఆ వర్గాలు తెలిపాయి.
- "ఓటింగ్ నిరసన", "వివిధ రంగాలలో భాగస్వామ్యం", "సమాజ నిర్మాణ సంస్కరణలు" మరియు "అసంతృప్తిగా ఉన్నారా?



ఢిల్లీ : ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తూ, వివిధ సమస్యలను లేవనెత్తుతున్న రెండు పోస్టర్లు ఢిల్లీ మెట్రో ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ లైన్‌లోని ఒక రైలు లోపల అంటించి ఉండటంతో, గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఏ4 సైజులో ఉన్న ఆ నలుపు-తెలుపు పోస్టర్లపై "మీ జీవితాన్ని మీరే మార్చుకోవచ్చు", "ఓటింగ్ నిరసన", "వివిధ రంగాలలో భాగస్వామ్యం", "సమాజ నిర్మాణ సంస్కరణలు" మరియు "అసంతృప్తిగా ఉన్నారా? మీరు ఒంటరి కాదు" వంటి నినాదాలు ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో దేశంలో వచ్చిన మార్పుల గురించి తొమ్మిది వాదనలను మిగతా..2లో

రూ.10వేలకోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం

ర్యాలీని వాయిదా వేసుకోండి'

- రాహుల్ గాంధీకి ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) లేఖ రాసింది.
- నవంబర్ 1న చేపట్టే ర్యాలీని వాయిదా వేసుకోవాలని కోరింది.
- నవంబర్ 10 తర్వాత నిర్వహించాలని కాంగ్రెస్ అగ్రనేతకు సూచించింది



ఢిల్లీ : దీపావళి పండుగకు ముందు దిల్లీలో నిర్వహించనున్న ఇండియా కూటమి ర్యాలీని వాయిదా వేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) విజ్ఞప్తి చేసింది. నవంబర్ 1న రాంలీలా మైదాన్‌లో జరగనున్న ఈ సభ వల్ల పండుగ సీజన్‌లో వ్యాపార కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ర్యాలీ కారణంగా సుమారు రూ.10 వేల కోట్ల వ్యాపారానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. నవంబర్ 10 తర్వాత సభ నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని కోరింది. మిగతా..2లో

కమీషన్ల కోసం కక్కుర్తిపడి కాళేశ్వరం కట్టారు..

ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు



- కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రాణహిత చేవెళ్లకు బదులుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించాలనే తప్పుడు నిర్ణయాన్ని తీసుకున్న బీఆర్ఎస్..
- ఇంకా సిగ్గులేకుండా మాట్లాడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

హైదరాబాద్, అక్టోబర్ 24: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ పార్టీ పదేపదే అబద్ధాలు చెబుతోందని నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో నీటిపారుదల వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి దుయ్యబట్టారు.

సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ముంబయి పర్యటన

తుమ్మిడిహట్టిపై మహారాష్ట్రతో చర్చలు

- తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపనున్నారు.
- సీఎంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులు వెళ్లనున్నారు.
- సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ముంబయి వెళ్లనున్నారు.



హైదరాబాద్: : తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు ముహూర్తం ఖరారైంది. సోమవారం ముంబయిలో చర్చలు జరగనున్నాయి. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం ముంబయి వెళ్లనున్నారు. తుమ్మిడిహట్టిపై ముంబయిలో ఇరురాష్ట్రాల సీఎంలు సమావేశం కానున్నారు.

నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు

సాగునీటి ప్రాజెక్టులపై శుక్రవారం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశంలో భాగంగా తుమ్మిడిహెట్టిపై ప్రధానంగా చర్చించారు. 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించేందుకు అవసరమైన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చిన తర్వాత తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే ప్రాజెక్టు రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను సీఎం ఆదేశించారు. గతంలో 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర అంగీకరించిందని అయితే అంత తక్కువ ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే మిగతా..2లో

నా చిన్నతనంలో అన్యాయాలను

చూడలేకే నక్సలైట్ అయ్యా



- మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.
- స్త్రీల రాజకీయ ఎదుగుదలలో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు.

హైదరాబాద్, అక్టోబరు 24 : మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. స్త్రీల రాజకీయ ఎదుగుదలలో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఆయా సమస్యలకు భయపడకుండా వాటిని అధిగమించి వనితలు ఉన్నత స్థానాల్లోకి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు..

ఉత్తరాంధ్ర వైపు దూసుకొస్తున్న 'ఆర్నాబ్' తుపాను.. 27, 28 తేదీల్లో కుంభవృష్టి!



బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

27, 28 తేదీల్లో తీరం దాటే అవకాశం

ఉత్తర కోస్తా జిల్లాలకు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు!

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచన

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తుపానుగా మారేందుకు సిద్ధమవుతోంది. ఈశాన్య రుతుపవనాల సీజన్‌లో ఏర్పడుతున్న ఈ తొలి తుపానుకు 'ఆర్నాబ్' అని పేరు పెట్టనున్నారు. ఇది ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. శుక్రవారం తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది శనివారం నాటికి వాయుగుండంగా, మిగతా..2లో

ఆ పరీక్షను వాయిదా వేయాలి.. సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శనివారం బహిరంగ లేఖ రాశారు.

నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్, అక్టోబరు 24 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (శనివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయొద్దని సూచించారు. నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. రాజు జీజు, టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షలు ఒకే తేదీలో ఉండటంతో మిగతా..2లో

ఏపీ పరిషత్ పోరుకు పోటెత్తిన నామినేషన్లు..

నువ్వా నేనా అంటున్న టీడీపీ, వైసీపీ



- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు భారీగా దాఖలైన నామినేషన్లు
- ఎంపీటీసీలకు 51,902, జెడ్పీటీసీలకు 5,724 నామినేషన్లు
- నామినేషన్ల దాఖలులో టీడీపీ, వైసీపీ మధ్య తీవ్ర పోటీ
- ప్రభుత్వంపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న కూటమి
- జగన్‌ది 'హిట్ అండ్ రన్' రాజకీయమంటూ విమర్శలు

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. పరిషత్ పోరులో పోటీ చేసేందుకు

జగన్ మనస్తత్వం

రాష్ట్రానికే ప్రమాదం

- రాష్ట్రంలో శాంతిభద్రతలకు రాజకీయ పార్టీలే సవాల్‌గా మారుతున్నాయని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు.
- గతంలో బయట శక్తుల నుంచి ఎదురైన సమస్యలు ఇప్పుడు ఓ రాజకీయ పార్టీ నుంచి వస్తున్నాయని ధ్వజమెత్తారు.



అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలకు రాజకీయ పార్టీలే సవాల్‌గా మారుతున్నాయని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. గతంలో బయట శక్తుల నుంచి ఎదురైన సమస్యలు ఇప్పుడు ఓ రాజకీయ పార్టీ నుంచి వస్తున్నాయని ధ్వజమెత్తారు. రాజకీయ నాయకులే నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు సమస్యలు సృష్టించిన రాష్ట్రాలు అభివృద్ధికి నోచుకోలేదని స్పష్టం చేశారు. 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం పరాకాష్ఠకు చేరిందని, తెలుగు జాతి మొత్తం తిరుగుబాటు చేసే పరిస్థితిని గత పాలకులు తీసుకొచ్చారని మండిపడ్డారు. నేరాలు, రౌడీయిజాన్ని ప్రజలు హర్షించరని. మిగతా..2లో

పీసుమామిడి పేలుడు ఘటనపై

జగన్ దిగ్భ్రాంతి.. సమగ్ర విచారణకు డిమాండ్

అత్యంత బాధాకరమన్న జగన్



- అల్లూరి జిల్లాలో రోడ్డు పనుల వద్ద భారీ పేలుడు
- జిలెటిన్ స్టిక్స్ పేలి ఏడుగురి మృతి

అమరావతి: అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అనంతగిరి మండలం పీసుమామిడి ఘాట్ రోడ్డులో నిర్మాణ పనుల్లో భాగంగా జిలెటిన్ స్టిక్స్ పేలడంతో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో, విధి నిర్వహణకు వెళుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కూడా ఉండటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో ఒక బొలెరో, ఒక టిప్పర్ వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. పోలీసులు, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

ఉత్తరాంధ్ర వైపు దూసుకొస్తున్న
‘ఆర్నాబ్’ తుపాను.. 27, 28 తేదీల్లో కుంభవృష్టి!

ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా మారి, సోమవారం (అక్టోబర్ 26) ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడనుంది. ఆ తర్వాత పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల వైపునకు చేరుతుందని ఐఎండీ అంచనా వేస్తోంది. తుపాను ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర జిల్లాల్లో గంటకు 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్ని వాతావరణ సమూనాలు ఇది మరింత బలపడి తీవ్ర లేదా అతి తీవ్ర తుపానుగా మారవచ్చని సూచిస్తున్నాయి. ఈ నెల 27, 28 తేదీల్లో శ్రీకాకుళం నుంచి పశ్చిమ గోదావరి వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు, అక్కడక్కడా కుంభవృష్టి కురిసే అవకాశం ఉంది. ఒడిశా తీరంలోనూ ఇదే తరహాలో వర్షాలు పడతాయని హెచ్చరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. సంబంధిత జిల్లాల యంత్రాంగాలను సిద్ధం చేశాయి. సముద్రం అలజడిగా ఉన్నందున, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఐఎండీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఖరీఫ్ పంట కోత దశలో ఉన్నందున, రైతులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని విడుదల చేస్తున్నారు. ప్రజలు అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పీసుమామిడి పేలుడు ఘటనపై
జగన్ దిగ్భ్రాంతి.. సమగ్ర విచారణకు డిమాండ్

స్థానికుల కథనం ప్రకారం... రోడ్డు విస్తరణ పనుల కోసం రాళ్లను పగలగొట్టేందుకు బొలెరో వాహనంలో జిలెటిన్ స్టిక్స్ ఉంచారు. సమీపంలో ఉన్న టిప్పర్‌కు డీజిల్ నింపుతుండగా ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. ఈ మంటలు వేగంగా వ్యాపించి జిలెటిన్ స్టిక్స్ ఉన్న వాహనానికి అంటుకోవడంతో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో విశాఖపట్నం నుంచి మద్దిరేబు ఎంపీపీ పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయురాలు సునీతతో పాటు కార్మికులు మణి, నారాయణరావు, పవన్ కుమార్ మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ దుర్ఘటనలో కార్మికులతో పాటు ప్రభుత్వ టీచర్ సునీత కూడా మృతి చెందడం అత్యంత బాధాకరం. ఉపాధి కోసం వచ్చిన కార్మికులు, విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయురాలు ఇలా ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలి. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక పరిహారం అందించాలి“ అని డిమాండ్ చేశారు. ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ముంబయి పర్యటన
తుమ్మిడిహట్టిపై మహారాష్ట్రతో చర్చలు

ఆశించినంత నీటిని తెచ్చుకునే వీల్లేదని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. అందుకే 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు సిద్ధమయ్యారు. అందుకు అవసరమైన సాంకేతిక నివేదికలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలని ఇప్పటికే అధికారులకు సూచించారు. మహారాష్ట్రతో చర్చల సందర్భంగా తెలంగాణ నీటి అవసరాలు, వాదనలను సమర్థవంతంగా వివరించనున్నారు.

రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది

మరోవైపు రాష్ట్ర ప్రజల కష్టాలకు కారణమైన బీఆర్ఎస్ నేతలే ప్రస్తుతం అబద్ధాలు చెబుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలోనే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని, కేసీఆర్ తీరు వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో పరిస్థితులు ఉన్నాయని, ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఎల్‌నినో వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ నేతలు చేసే విషప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు.

కమీషన్ల కోసం కక్కుర్తిపడి కాళేశ్వరం కట్టారు..
ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు

‘బీఆర్ఎస్ కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకుంది. ఉద్దేశపూర్వకంగానే ప్రాణహిత చేవెళ్ల నుంచి మేడిగడ్డకు మార్చారు. ప్రాజెక్ట్ వ్యయాన్ని 37వేల కోట్ల నుంచి లక్షన్నర కోట్లకు పెంచారు. వాళ్ళు కట్టిన ప్రాజెక్ట్ వాళ్ల హయాంలోనే కూలిపోయినా.. ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. సీతారామ ప్రాజెక్ట్ రీ డిజైన్ పేరిట 2వేల కోట్ల ప్రాజెక్ట్ వ్యయాన్ని 20 వేల కోట్లకు పెంచారు. అధిక వ్యయంతో నిర్మించినా సరే.. కనీసం ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? జూరాల, దేవాదుల, పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ పూర్తి చేసి ఉంటే ఈ రోజు ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై ఉండేది కాదు. రాష్ట్రంలో నీటి పారుదల వ్యవస్థను కేసీఆర్ అండ్ కంపెనీ సర్వ నాశనం చేసింది. అబద్ధాలు చెబుతూ.. ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పేర్ల ముందు జోసెఫ్ గోబెల్స్ అని పెట్టుకుంటే బాగుంటుంది’ అంటూ మంత్రి ఉత్తమ్ తీవ్రంగా విమర్శించారు.

ఢిల్లీ మెట్రో రైలులో ప్రభుత్వాన్ని
ప్రశ్నించే పోస్టర్లు కలకలం.. కేసు నమోదు

కూడా అవి జాబితా చేశాయని ఆ వర్గాలు తెలిపాయి. క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్ గ్రూప్‌లో చేరమని ప్రజలను ఆహ్వానించిన పోస్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తులో స్పెషల్ సెల్ కూడా పాలుపంచుకుంటోందని వారు తెలిపారు.

ముంబయిలో తీవ్ర కలకలం: అమితాబ్ బచ్చన్ నివాసం, మేయర్ ఆఫీస్‌కు బాంబు బెదిరింపులు

అక్టోబర్ 20న ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కు చెందిన ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ లైన్‌లో రైలు ఆపరేటర్‌గా పనిచేస్తున్న తరుణ్ చౌదరి విధుల్లో ఉన్నప్పుడు ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. చౌదరి సాయంత్రం 6.50 గంటల ప్రాంతంలో న్యూఢిల్లీ స్టేషన్ నుండి యశోభూమి స్టేషన్‌కు బయలుదేరగా, ఆ రైలు సాయంత్రం 7.15 గంటల ప్రాంతంలో గమ్యస్థానానికి చేరుకుంది. క్యాబిన్ లోపల నుండి రైలును తనిఖీ చేస్తుండగా, ఒక సీటుపై అంటించిన రెండు పోస్టర్లను అతను గమనించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అతను ఆ పోస్టర్లను తొలగించి, తన ఉన్నతాధికారులకు మరియు ఆపరేషన్స్ కంట్రోల్ సెంటర్‌కు తెలియజేశాడు. అనంతరం వాటిని ద్వారకా సెక్టార్ 21లోని స్టేషన్ కంట్రోలర్‌కు అప్పగించాలని అతనికి ఆదేశాలు అందాయి. ఆ తర్వాత స్టేషన్ కంట్రోలర్ పోలీసులకు సమాచారం అందించారు. రైలు లోపల వాటిని అంటించిన వ్యక్తిని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వర్గాలు తెలిపాయి.

ఆ పరీక్షను వాయిదా వేయాలి..
సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ



వేలాది మంది తెలంగాణ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో గ్రూప్ జీజు పరీక్ష రాసే అభ్యర్థులు వెంటనే తెలంగాణకు తిరిగివచ్చి ఏఈఈ పరీక్ష రాయడం ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.

ఆ రెండు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలి


ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమైన రెండు పోటీ పరీక్షల్లో నిరుద్యోగ యువత ఒకదాన్ని వదులుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. పరీక్షల తేదీలు మార్చాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా టీజీపీఎస్సీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పరీక్షల తేదీలను పున: పరిశీలించాలని అక్టోబర్ 14వ తేదీనే టీజీపీఎస్సీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారని ప్రస్తావించారు. నిరుద్యోగ యువత రెండు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరారు.

నిరుద్యోగ యువత భవిష్యత్తును బలి చేయొద్దు..

ఒడిశా, బిహార్ వంటి రాష్ట్రాల్లో పరీక్షల తేదీలు మార్చినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదు? అని హరీశ్‌రావు నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్.. భేషజాలకు పోయి నిరుద్యోగ యువత భవిష్యత్తును బలి చేయొద్దని హితవు పలికారు. తక్షణమే జోక్యం చేసుకొని నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ (సివిల్) పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి గందరగోళం జరగకుండా ప్రభుత్వం, టీజీపీఎస్సీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.

మొదటి పేజి తరువాయి

జగన్ మనస్తత్వం రాష్ట్రానికే ప్రమాదం



అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చంద్రబాబు తెలిపారు. వైఎస్ఆర్‌తో పోల్చితే జగన్‌ది భిన్న మనస్తత్వం: ప్రజా వ్యతిరేకత తగ్గించుకోవడానికి గొడ్డలి పార్టీ హింసను ప్రేరేపించిందని సీఎం ఆరోపించారు. గొడ్డలి పార్టీ ఇప్పుడే కోలుకునే పరిస్థితి లేదని అన్నారు. అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ క్రిమినల్ పాలిటిక్స్‌కు దిగారని చంద్రబాబు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ మనస్తత్వంతో పోల్చితే జగన్‌ది భిన్న మనస్తత్వం అని అది రాష్ట్రానికే ప్రమాదం అని సీఎం చంద్రబాబు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు 59 పిటిషన్లు వేశారని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు అన్నివిధాలా ప్రయత్నించారని, ఆర్థిక సంఘం నిధులు రాకుండా స్థానిక ఎన్నికలు అడ్డుకునే యత్నం చేశారని వెల్లడించారు. బీసీల రిజర్వేషన్ల కోసం ప్రభుత్వ సుప్రీంకోర్టు వరకూ వెళ్లి పోరాడిందని, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ బీసీలకు సీట్లు ఇచ్చామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ‘జగన్‌కు సంబంధించి హింస, అబద్ధాలు, అరాచకంపై ప్రజల్లో చర్చ జరగాలి. ఫేక్ ప్రచారం చేసి కోర్టులకు వెళ్తూ క్రిమినల్ లిటిగెంట్లుగా మారుతున్నారు. కోర్టులకు కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. బురకాలు వేసుకుని మరీ నామినేషన్ పత్రాలు లాక్కొచ్చి మిలిటెంట్లుగా తయారవుతున్నారు. జగన్ చర్యలు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పై ఆందోళన కలిగించేలా ఉన్నాయి. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య ఉందని రాష్ట్రపతి పాలన డిమాండ్ చేయటం అతని అజెండా. ఒకే అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించేలా మాట్లాడతారు.‘ -చంద్రబాబు, ముఖ్యమంత్రి అదే హింస - అవే అబద్ధాలు - అవే అరాచకాలు: రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామని, ఇటుక ఇటుక పేర్చుకుంటూ ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. క్యాలెండర్ పెట్టుకుని ఉద్యోగాలు ఇస్తున్నామని చెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి హింట్ అండ్ రన్ విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. క్రిమినల్ లిటిగెంట్ గా వ్యవహరిస్తున్న జగన్ తీరును ఎండగట్టారు. స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైఎస్సార్సీపీ ప్రోత్సహించిన హింసాత్మక ఘటనల వీడియోలు ప్రదర్శించారు. అదే హింస - అవే అబద్ధాలు - అవే అరాచకాలు పేరుతో వైఎస్సార్సీపీ హింసా రాజకీయాలపై ముఖ్యమంత్రి బుక్ లెట్ విడుదల చేశారు.

ఏపీ పరిషత్ పోరుకు పోటెత్తిన నామినేషన్లు.. నువ్వా నేనా అంటున్న టీడీపీ, వైసీపీ



అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి భారీ ఎత్తున స్పందన లభించింది. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఉన్న 659 జెడ్పీటీసీ స్థానాలకు మొత్తం 5,724 నామినేషన్లు, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఏకంగా 51,902 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల చివరి రోజున అత్యధికంగా జెడ్పీటీసీలకు 3,315, ఎంపీటీసీలకు 25,016 నామినేషన్లు రావడం ఎన్నికల వేడిని సూచిస్తోంది. నామినేషన్ల దాఖలులో అధికార, ప్రతిపక్ష పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీపడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ తరపున అత్యధికంగా 22,013 నామినేషన్లు దాఖలు కాగా, వైసీపీ నుంచి 20,556 మంది నామినేషన్లు వేశారు. ఇక జనసేన పార్టీ తరపున 4,609 మంది, బీజేపీ నుంచి 1,150 మంది తమ అభ్యర్థిత్వాలను నమోదు చేసుకున్నారు. అదేవిధంగా, జెడ్పీటీసీ స్థానాలకు కూడా ప్రధాన పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. టీడీపీ తరపున 2,078 నామినేషన్లు దాఖలు కాగా, వైఎస్ఆర్సీపీ నుంచి 1,815 మంది బరిలో నిలిచారు. కూటమిలోని జనసేన పార్టీ నుంచి 679 మంది, బీజేపీ తరపున 255 మంది నామినేషన్లు వేశారు.

జగన్‌పై కూటమి విమర్శలు

ఇంత భారీ సంఖ్యలో ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్లు దాఖలైనప్పటికీ, కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. జగన్ తీరును ‘హిట్ అండ్ రన్‘ థియరీగా వారు అభివర్ణిస్తున్నారు. కేవలం ప్రెస్ మీట్లు పెట్టడానికే బెంగళూరు నుంచి అమరావతికి వస్తున్నారని, నిరాధార ఆరోపణలు చేసి తిరిగి వెళ్లిపోతున్నారని కూటమి పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలను గమనించకుండా జగన్ వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. మొత్తం మీద నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పరిషత్ ఎన్నికల రాజకీయం మరింత వేడెక్కింది.

నా చిన్నతనంలో అన్యాయాలను చూడలేకే నక్సలైట్ అయ్యా



మహిళా రాజకీయ నాయకత్వం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ గురుదీప్ సింగ్ సత్వాల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోటా నీలిమ, పెద్దఎత్తున మహిళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

నేను ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నా..

‘నా చిన్నతనంలో నేను ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాను. ఆకలి బాధలు చూశాను.. అయినప్పటికీ అన్ని కష్టాలను ఎదుర్కొని.. నేడు ఈ స్థాయికి చేరుకున్నాను. ములుగు ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పెద్దల అండదండలతో పంచాయతీరాజ్ శాఖకు మంత్రి కాగలిగాను. నాకు ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేదు. అపర వనరులు ఉన్న ప్రాంతం ములుగు. అలాంటి ప్రాంతంలో ఒక పేద కుటుంబంలో నేను జన్మించాను. చిన్నతనంలో అన్యాయాలను చూడలేకే నక్సలైట్ అయ్యాను. నేనెప్పుడూ నక్సలైట్ అవుతానని అనుకోలేదు.. కానీ నక్సలైట్ అయ్యాను. ఆ తర్వాత లాయర్, ఎమ్మెల్యే, మంత్రి అవుతానని ఎన్నడూ ఊహించలేదని.. కానీ కష్టాన్ని నమ్ముకొని పనిచేశాను. నేడు మంత్రిగా మీ ముందు ఉన్నాను’ అని మంత్రి సీతక్క తెలిపారు.

ప్రజలతోనే ఉండాలనేది నా సిద్ధాంతం...

‘నేను మంత్రిగా ఉన్నప్పటికీ ఎప్పుడు నా మూలాలు మరిచిపోలేదు. ప్రజాజీవితమంటే జనంతోనే ఉండాలి. ఇప్పటికీ ప్రతివారం రెండు రోజులు.. నేను ములుగు ప్రజల మధ్యనే ఉంటాను. జనం ఎన్నుకున్నారని.. వారితోనే ఉండాలనేది నా సిద్ధాంతం. ఎమ్మెల్యే, మంత్రి కాగానే ప్రజలతో దూరంగా ఉండాలని.. అప్పుడే గౌరవం ఉంటుందని కొందరు భావిస్తారని.. కానీ నేను ఆ భావనకు పూర్తి విరుద్ధం. మేము ప్రజలకు జవాబుదారులమని.. బాసులం కాదని.. మనం సేవకులం. నాయకులకు ప్రజలే బలం. అయితే మహిళలు ఉన్నతస్థాయికి ఎదిగినా వివక్షతను ఎదుర్కొంటున్నారు. పురుష మంత్రులకు ఇచ్చినంత గౌరవం.. మహిళా మంత్రులకు ఇవ్వరు. అయినప్పటికీ మనం వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. డెడికేషన్, డిటర్మినేషన్‌తో పనిచేస్తూ పోవాలి. నా జీవితం కష్టాల కలపోత, పోరాటాలమయం. నా కష్టాలను, పోరాటాలను ఎప్పటికీ మర్చిపోను’ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

రూ.10వేలకోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం- ర్యాలీని వాయిదా వేసుకోండి‘- రాహుల్ కు ట్రేడర్స్ లేఖ



సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ వచ్చే నెల 1న రాంలీలా మైదాన్‌లో ఇండియా కూటమి భారీ ర్యాలీకి పిలుపునిచ్చింది.ఈ నేపథ్యంలోనే రాహుల్ కు సీటీఐ ఛైర్మన్ బ్రిజేశ్ గోయల్ లేఖ రాశారు. “దేశ రాజధానిలో ధన్‌తేరస్, దీపావళి, భాయ్‌దూజ్ పండుగల సందర్భంగా వ్యాపార లావాదేవీలు భారీగా జరుగుతాయి. బంగారం, వెండి, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, పాత్రలు, డ్రై ఫ్రూట్స్, స్వీట్లు, వాహనాలు, స్థిరాస్తులు, బహుమతుల విక్రయాలు ఈ సమయంలో ఊపందుకుంటాయి. పండుగలకు వారం రోజుల ముందే మార్కెట్లలో కొనుగోళ్లు పెరుగుతాయి. ఈ కీలక సమయంలో భారీ ర్యాలీ నిర్వహిస్తే వినియోగదారుల రాక తగ్గడంతో పాటు సరుకుల రవాణా కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ధన్‌తేరస్ సందర్భంగా దిల్లీలో వివిధ రంగాల్లో కలిపి సుమారు రూ.25 వేల కోట్ల వ్యాపారం జరుగుతుంది. ఇలాంటి సమయంలో రహదారులపై రద్దీ, భద్రతా ఏర్పాట్లు, రవాణా ఆంక్షలు వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయి. అక్టోబర్‌లో దిల్లీలో జరిగిన ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు, రహదారుల మూసివేతల వల్ల వ్యాపారులు ఇప్పటికే సుమారు రూ.3 వేల కోట్ల మేర నష్టపోయారు. కన్నాట్ ప్లేస్, ఇండియా గేట్, దిల్లీలోని ఇతర ప్రాంతాల్లో ర్యాలీలు, ట్రాఫిక్ ఆంక్షల కారణంగా హోల్‌సేల్ మార్కెట్లకు సరుకుల తరలింపు కష్టమైంది. రిటైల్ దుకాణాలకు వినియోగదారుల రాక తగ్గింది. పండుగల సమయంలో ఇలాంటి పరిస్థితులు పునరావృతమైతే వ్యాపారంపై మరింత ప్రభావం పడుతుంది“

ఐదు కిలోమీటర్ల పరిధిలో 20 మార్కెట్లు

రాంలీలా మైదాన్‌కు ఐదు కిలోమీటర్ల పరిధిలో సుమారు 20 ప్రధాన హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లు ఉన్నాయని సీటీఐ వివరించింది. వీటిలో చాందినీ చౌక్, సదర్ బజార్, చావ్రీ బజార్, భాగీరథ్ ప్యాలెస్, ఖారీ బావోలీ, కశ్మీరీ గేట్, నయా సడక్, మోరీ గేట్, కినారీ బజార్, దరీబా, దర్యాగంజ్, అజ్మేరీ గేట్, జామా మసీదు, కరోల్‌బాగ్, ఆజాద్ మార్కెట్ వంటి కీలక వాణిజ్య కేంద్రాలున్నాయి. ఈ మార్కెట్ల నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు సరుకులు సరఫరా అవుతుంటాయి. ర్యాలీ సందర్భంగా బారికేడ్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టడం, ప్రజా రవాణాపై పరిమితులు విధించడం వంటివి జరిగితే వ్యాపార కార్యకలాపాలు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొంది. ఇతర రాష్ట్రాల నుంచి దిల్లీకి వచ్చే వ్యాపారులు, కొనుగోలుదారులు దిల్లీ రైల్వే స్టేషన్ల ద్వారా ప్రయాణిస్తుంటారని గుర్తు చేసింది. భారీ జనసమూహాలు, రహదారులపై ఆంక్షలు ఉంటే వారు మార్కెట్లకు చేరుకోవడం కష్టమవుతుందని, పండుగల సమయంలో ఢిల్లీకి వచ్చేందుకు వెనుకాడే ప్రమాదం ఉందని తెలిపింది

‘ప్రజాస్వామ్య హక్కును గౌరవిస్తూనే’

శాంతియుత నిరసనలు చేపట్టడం, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం రాజకీయ పార్టీల హక్కేనని సీటీఐ అంగీకరించింది. అయితే, కీలక వాణిజ్య ప్రాంతాల్లో పండుగల సమయంలో భారీ ర్యాలీలు నిర్వహించకుండా ప్రత్యామ్నాయ తేదీలను పరిశీలించాలని కోరింది. ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని లేఖలో పేర్కొంది. నవంబర్ 10 తర్వాత ర్యాలీ నిర్వహిస్తే పండుగల సమయంలో వ్యాపార కార్యకలాపాలకు అంతరాయం తగ్గుతుందని తెలిపింది.

సీఎం విజయ్ కీలక నిర్ణయం.. ప్రశంసించిన కేంద్రం!





ఢిల్లి : తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి ప్రశంసలు లభించాయి. రాష్ట్రంలోని విమానాశ్రయాల్లో విమాన ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) తగ్గిస్తూ తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతించారు. విమాన ప్రయాణాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలంటే కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ముడి చమురు ధరల నేపథ్యంలో విమానయాన సంస్థలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది. తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. చెన్నై విమానాశ్రయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై వ్యాట్‌ను ప్రస్తుతం ఉన్న 29 శాతం నుంచి 16 శాతానికి తగ్గించారు. రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో ఈ పన్నును 29 శాతం నుంచి కేవలం ఒక శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయం నవంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. 2027 అక్టోబర్ 31 వరకు ఈ పన్ను రాయితీ కొనసాగుతుంది. రాష్ట్రంలోని నగరాల మధ్య విమాన సర్వీసులను పెంచడం, విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులను తగ్గించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యాలు. ఈ నిర్ణయంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. విమాన ఇంధనంపై వ్యాట్ తగ్గింపు విమానయాన రంగానికి స్వాగతించదగిన చర్య అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి విజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. విమాన ప్రయాణాన్ని మరింత చౌకగా మార్చేందుకు కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రయాణికుల ప్రయోజనాలే ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని అన్నారు. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కూడా తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఇలాంటి చర్యలతో విమాన మార్గాల అనుసంధానం మెరుగుపడుతుందని, రాష్ట్రంలో పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొంది. విమానయాన రంగం మరింత బలోపేతం కావడానికి, విమాన ప్రయాణం ఎక్కువ మందికి అందుబాటులోకి రావడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదపడతాయని అభిప్రాయపడింది. తమిళనాడులో విమాన ఇంధనంపై అధిక పన్నుల కారణంగా కొత్త విమాన సర్వీసులను ప్రారంభించేందుకు విమానయాన సంస్థలు ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయాలు గతంలో వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా కోయంబత్తూరు, సేలం వంటి పారిశ్రామిక నగరాల నుంచి మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభించాలన్న డిమాండ్లు ఉన్నాయి. తాజాగా ప్రకటించిన పన్ను తగ్గింపుతో రాష్ట్రంలోని విమాన కనెక్టివిటీ మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. అయితే, ఈ నిర్ణయం వల్ల విమాన టికెట్ల ధరలు ఎంతమేర తగ్గుతాయన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్. అక్టోబర్ .24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు

రుద్రసేన ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత నిమజ్జనం

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి వీడ్కోలు పలికిన భక్తులు



(ప్రజా న్యూస్ అక్టోబర్ 24 ఆందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)
జోగిపేట: అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట పట్టణంలో రుద్రసేన ఆధ్వర్యంలో దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల జైజైకారాల మధ్య నిమజ్జనానికి ఊరేగింపుగా బయలుదేరారు.దుర్గామాత నామస్మరణలు, భక్తుల నినాదాలతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రుద్రసేన సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు.ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, పట్టణంలో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు ఈ కార్యక్రమంలో ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ చైర్మెన్ కృష్ణారెడ్డి పటేల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు కౌన్సిలర్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

జోగిపేటలో ఘనంగా ఫస్ట్ వార్డు కౌన్సిలర్ అరుణ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు



(ప్రజా న్యూస్ అక్టోబర్ 24 అందోల్ ప్రతినిధి మహమ్మద్ అబెద్)
జోగిపేట: అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట పట్టణంలో ఫస్ట్ వార్డు కౌన్సిలర్ అరుణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అరుణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, అభిమానులు పాల్గొని అరుణ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అరుణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలతో జోగిపేటలో సందడి నెలకొంది.

సంగారెడ్డిలో వైకుంఠ శ్రీరామనారాయణ స్వామివారిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ



ప్రజా న్యూస్ అక్టోబర్ 24 ఆందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్

:తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డిలో వైకుంఠ శ్రీరామనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.మంత్రి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది

సౌదీలో చిక్కుకున్న భారత ఉమ్రా యాత్రికులను తక్షణమే స్వదేశానికి రప్పించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేయాలి

: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు





(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 24: ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..
సౌదీ అరేబియాలోని మక్కా, మదీనా, జెద్దా ప్రాంతాల్లో చిక్కుకుపోయిన భారత ఉమ్రా యాత్రికులను తక్షణమే స్వదేశానికి రప్పించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.గత 1520 రోజులుగా విమాన సర్వీసులు నిలిచిపోవడంతో భారతదేశం నుంచి ఉమ్రా యాత్రకు వెళ్లిన సుమారు 4,000 మంది యాత్రికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యాత్రికులను తీసుకెళ్లిన ఏజెంట్లు తిరుగు ప్రయాణ ఏర్పాట్ల విషయంలో చేతులెత్తేయడంతో వారు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.యాత్రకు వెళ్లిన వారిలో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే కావడంతో, అధిక ధరలతో ఉన్న ఇతర విమాన టికెట్లు కొనుగోలు చేయలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తక్షణమే స్పందించి, సంబంధిత కేంద్ర మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించి, ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేసి యాత్రికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 500600 మంది యాత్రికులు అక్కడ చిక్కుకుపోయినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని వారిని తిరిగి రప్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

దసరా సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా వారి నివాసం వద్ద కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు...



కుత్బుల్లాపూర్. అక్టోబర్ .24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్
విజయదశమి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా వారి నివాసం వద్ద కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ , డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ రుద్ర అశోక్ మరియు పోలే శ్రీకాంత్ కలిసి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా వారి నివాసం లో కలిశారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం పనిచేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, పార్టీ నాయకత్వం సూచనలతో ప్రజాసేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని నాయకులు తెలిపారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 24 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవి లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి – ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు...ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ప్రజల ప్రాణాల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకున్నారు... రక్తదానం ఎంతో విలువైనదని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదాతలు చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొన్నారు...
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసిన రక్తదాతలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.... ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రక్తదాతలు మిర్యాలగూడ డివిజన్ పోలీస్ అధికారులు, లయన్స్ తదితరులు పాల్గొన్నారు...

ఆత్మకూరులో టీడీపీలోకి చేజర్ల మండల వెసీపీ నేతల బారీ చేరికలు

- మంత్రి ఆనం సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ మండల అధ్యక్షుడు తూమాటి విజయ భాస్కర్ రెడ్డి, ఆయన అనుచరులు 110 కుటుంబాలు


- భాస్కర్ రెడ్డి నాయకత్వంలో వైసీపీకి వీడ్కోలు పలికిన పలువురు కీలక నేతలు, వందలాది మంది కార్యకర్తలు



ఆత్మకూరు అక్టోబర్ 24 ప్రజాన్యూస్ నెట్ వర్క్, రిపోర్టర్. యు. ప్రవీణ్ కుమార్ :
ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి రాజకీయ చేరికలు కొనసాగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చేజర్ల మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీ తూమాటి విజయ భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కూడిన 110 కుటుంబాలతో పాటు పలువురు కీలక నాయకులు, వందలాది మంది కార్యకర్తలతో కలిసి శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కల్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి కార్యాలయం ఈ భారీ చేరికలకు వేదికైంది.రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు తూమాటి విజయ భాస్కర్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు, ఇతర ముఖ్య నాయకులకు స్వయంగా తెలుగుదేశం పార్టీ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చేజర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా మంత్రి ఆనం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో చేజర్ల మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరడం చేజర్ల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా తీవ్రంగా బలహీనపడుతోందని, తాజా చేరికలతో ఆ పార్టీ ఉనికికే సవాల్ ఎదురవుతోందని స్థానిక టీడీపీ నాయకులు అభిప్రాయపడ్డారు.తూమాటి విజయ భాస్కర్ రెడ్డి వంటి మాజీ మండల అధ్యక్షుడితో పాటు ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో పార్టీ మారడం స్థానిక రాజకీయ సమీకరణాల్లో కీలక పరిణామంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

వైభవంగా సంగారెడ్డి సాయిబాబా ఆలయ రజతోత్సవాలు

- శనివారం జరిగిన శిఖర కుంభాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన నిర్మల జగ్గారెడ్డి







(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల సాయిబాబా ఆలయం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన రజతోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ పర్యవేక్షణలో, జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సహకారంతో మూడు రోజులపాటు యజ్ఞయాగాదులు, కుంభ సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.కూకట్‌పల్లికి చెందిన నరేష్ పంతులు నేతృత్వంలో 30 మంది వేద పండితులు ఈ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదటి రోజు సుదర్శన యాగం, రెండో రోజు శత కలశాభిషేకం, మూడో రోజు శిఖర కుంభాభిషేకం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ సాగిన పూజలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.మూడో రోజు జరిగిన శిఖర కుంభాభిషేకంలో నిర్మల జగ్గారెడ్డి పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ముఖ్యులు టీ. కాశప్ప, కేవీ నర్సయ్య, ఎస్. వీరేందర్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించండి.

- వాటర్ వర్క్స్ అధికారులకు సిపిఐ వినతి పత్రం.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆధ్వర్యంలో



కుత్బుల్లాపూర్. అక్టోబర్ .24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్

ఎల్నీనో కారణంగా రాబోవు రోజుల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది కాబట్టి ప్రజలను అప్రమత్తత చేయడానికి, నీటి వృధాను అరికట్టడానికి వాటర్ వర్క్స్ అధికారులు అన్ని బస్తీలలో పర్యటించి ప్రజలను చైతన్యపరిచి నీటిని వృధా చేయకుండా చూడాలని నేడు సిపిఐ ఆధ్వర్యంలో చింతల్ సర్కిల్ వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వికాస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ,రాష్ట్ర నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ బస్తీలలో మంచినీరు సరఫరా చేసే సమయంలో అధికారులు పర్యటించి ఎవరైతే నీరు వృధా చేస్తున్నారో వారికి జరిమానా విధిస్తే నీటిని వృధా చేసే మిగతా ప్రజలు కూడా భయపడి నీటిని వృధా చేయకుండా ఉంటారని అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అనేకసార్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారని , నీటి వృధానీ అరికట్టాల్సిన వాటర్ వర్క్స్ అధికారులు అధికారులు కూడా ప్రకటనలకే పరిమితమైతే సరిపోదని వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు మొదలుపెట్టాలని అదేవిధంగా అక్రమంగా నడుస్తున్న వాటర్ ప్లాంట్లను కూడా మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు గిరి నగర్ మరియు జగద్గిరి గుట్టలో వివిధ ప్రాంతాలలో వివిధ బస్తీలలో ఎక్కడెక్కడ నీరు వృధాగా పోతుందో వాటి వివరాలను వాటర్ వర్క్స్ అధికారులకు ఇవ్వడం జరిగింది. వారం రోజుల్లోపు సిపిఐ ఇచ్చిన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ప్రజానాట్య మండల అధ్యక్షులు బాబు యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, కీర్తి శాఖ కార్యదర్శి వెంకటేష్, యాకూబ్, సిపిఐ నాయకులు ఇమామ్ యాదన్న, సాగర్, రాజేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు.

మిర్యాలగూడ అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ పి వెంకటయ్య

మిర్యాలగూడ ఎమ్మెల్యేని కలిసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. అండర్ పాస్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం 37. 95 కోట్ల రూపాయల పరిపాలన అనుమతి మంజూరు చేసింది .మిర్యాలగూడ బైపాస్ లోని నందిపాడు జంక్షన్ చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద కేఎం 58 ప్లస్ 780 వద్ద వి యు పి నిర్మాణానికి ప్రభుత్వము హెచ్చిటిపి బై జీవో పార్టీ నెంబర్ 545 తేదీ 22 10 2026 ద్వారా పరిపాలన అనుమతి మంజూరు చేయడం సంతోషకరం మొత్తం రూపాయలు 37 95 17 532 అక్షరాల 37 కోట్ల 95 లక్షల 1752 వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన ఫైనాన్స్ శాఖ అంగీకారం తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా మిర్యాలగూడ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి నందిపాడు జంక్షన్ అండర్ ప్రాస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతి లభించేలా నిరంతరం కృషిచేసి సమస్య పరిష్కారం కోసం పట్టుదలతో ముందుకు సాగిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించి ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఈ ప్రాజెక్టు కీలకంగా నిలవనుంది .ప్రభుత్వ అనుమతి తొలి అడుగు టెండర్లు పూర్తిచేసి నిర్మాణపాల న లో తొలితగతిన ప్రారంభించి ప్రజలకు ప్రయోజన చేకూర్చడమే ప్రత్యేకత అని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి.





పీర్జాదిగూడ సిటీబస్ టెర్మినల్ శంకుస్థాపనలో ప్రోటోకాల్ వివాదం

: బిఆర్ఎస్ ఆందోళనపై క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 24 : (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడలో రూ.3 కోట్లతో నిర్మించ తలపెట్టిన నూతన సిటీబస్ టెర్మినల్ శంకుస్థాపన కార్యక్రమంలో తీవ్ర ప్రోటోకాల్ వివాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భూమిపూజ వేదికపై స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పాటు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చిత్రపటాలు లేకపోవడం కలకలం రేపింది. ఫ్లెక్సీలు, వేదికపై ప్రజాప్రతినిధుల ఫోటోలు ఏర్పాటు చేయకపోవడంపై పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని మండిపడుతూ కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.పరిస్థితిని గమనించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జోక్యం చేసుకుని వేదికపై నుంచే బహిరంగంగా స్పందించారు. ఈ పొరపాటుపై ఎమ్మెల్యే మల్లారెడ్డికి క్షమాపణలు చెబుతున్నానని ప్రకటించారు. భవిష్యత్తులో అధికారుల నుంచి ఇలాంటి ప్రోటోకాల్ లోపాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని సూచిస్తూ, అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. మంత్రి వివరణ మరియు ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచనల అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు తమ ఆందోళనను విరమించాయి. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, కొల్తూరి మహేష్, కవిడే పోషయ్య, మాజీ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు కొరిపెల్లి నిర్మలలతో పాటు సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు పాషా, కల్యాణి, సంధ్య మరియు వివిధ డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జనరల్ బాడీ సమావేశం

ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు పాల్గొన్నారు.



ఎకుత్బుల్లాపూర్. అక్టోబర్ .24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్..

సమావేశం ముగిసిన అనంతరం అడిషనల్ కలెక్టర్ ని కలిసి జిల్లాలోని ఫిషరీస్ శాఖకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా జిల్లాలో ఫిషరీస్‌కు సంబంధించిన సమస్యలు, చేపల పెంపకం మరియు ఈ రంగానికి సంబంధించిన పలు అంశాలను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సమస్యలపై సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు
డి ఎఫ్ ఓ వెంకయ్య వైస్ ప్రెసిడెంట్ మోహన్ కృష్ణ మహిళా ప్రతినిధులు సత్యవతి సంతోషి వెంకటేష్, దేవేందర్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అభివృద్ధే లక్ష్యం సమస్యల పరిష్కారమే ధ్యేయం!

పోలీసుల విధులు, నేర పరిశోధనపై విద్యార్థులకు అవగాహన

- నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

- పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలి: ఎస్ఐ గోపాల్ రెడ్డి



నేరేడుచర్ల, అక్టోబర్ 24, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపాల్ రెడ్డి పోలీస్ శాఖ విధులు, నేరాల పరిశోధన, నేరస్థులను గుర్తించే పద్ధతులు, నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, ఫింగర్‌ప్రింట్ పరికరాల పనితీరు, పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ, నేరస్థుల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలను వివరించారు. మహిళలు, విద్యార్థులు, బాలల రక్షణలో పోలీసుల పాత్రను తెలియజేస్తూ, ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎస్ఐ గోపాల్ రెడ్డి సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీసుల విధులు, త్యాగాలు, ప్రజా రక్షణలో వారి పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

- పోలీసుల విధులు, నేర పరిశోధనపై విద్యార్థులకు అవగాహన

- సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల ఛేదనపై ఎస్ఐ పరమేష్ వివరణ



చింతలపాలెం మండలం, సూర్యాపేట జిల్లా, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా చింతలపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ పోలీసు శాఖ విధులు, నేర పరిశోధన, నేరస్థులను గుర్తించే పద్ధతులు, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, ఫింగర్‌ప్రింట్ పరికరాల పనితీరు, పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ, నేరస్థుల డేటాబేస్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థులు, బాలల రక్షణలో పోలీసుల పాత్రను వివరించారు. ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, వారి త్యాగాలకు ఘన నివాళులు అర్పించాలని ఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కామారెడ్డి గూడెంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

త్రిపురారం మండలం అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ రిపోర్టర్ గాసిరాం



నాగార్జున సాగర్ శాసనసభ్యులు గౌ : శ్రీ కుందూరు జై వీర్ రెడ్డి గారి ఆదేశానుసారం, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహనా,కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని గెలిపించుటకు ఈ రోజు 24-10-2026 న అన్నారం, కామారెడ్డి గూడెం, కొణతాలపల్లి, కంపాలపల్లి గ్రామల లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గొపగాని శ్రీనివాస్, రంగా రెడ్డి,నరోత్తమ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సలికంటి బాలకృష్ణ, ఆవిరండ్ల వీరయ్య, డ్రిప్ వెంకట్ రెడ్డి, రమణ రెడ్డి, కనగంటి మారయ్య, రమేష్ రెడ్డి, నర్సింహా రెడ్డి, సుభాష్ రెడ్డి, పనస అశోక్, నర్సింహా,బలరాం రెడ్డి,బంక్ శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్,రవి,యాదయ్య,సుందరయ్య,వెంకన్న, శ్రీకాంత్, నాగయ్య,శంకర్,ఏసు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో నాభిశిల పుష్కర వార్షికోత్సవం

: ముఖ్య అతిథులుగా మందుముల పరమేశ్వర్ రెడ్డి దంపతులు



ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 24 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

ఉప్పల్‌లో నాభిశిల (బొడ్డురాయి) పుష్కర 12వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నాభిశిల పుష్కర ద్వాదశ వార్షికోత్సవాన్ని ఇంత వైభవంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులు, పెద్దలు, సేవకులు, భక్తులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ పవిత్ర వార్షికోత్సవ సందర్భంగా ఉప్పల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గంటంబొట్ల వెంకటరమణ శర్మ (కన్నయ్య), శ్రీకర్ శర్మ, ప్రముఖులు తెలుకల మోహన్ రెడ్డి, పూజల ప్రభాకర్, చిందం వెంకటేష్, లింగంపల్లి రామకృష్ణ, సుంకు శేఖర్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మంద మురళీకృష్ణ రెడ్డి, వర్కాల మదన్ గౌడ్, సత్తిరెడ్డి, ఆల్వాల్ భాస్కర్, జనగామ రామకృష్ణ, అనిల్, తోకట రాజు, కుమార్, నరేష్ ముదిరాజ్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, బాబీతో పాటు బొడ్డురాయి కమిటీ సభ్యులు మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

– పోలీసుల విధులు, నేర పరిశోధనపై విద్యార్థులకు అవగాహన

– సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల ఛేదనపై ఎస్ఐ శ్రీకాంత్ వివరణ



గరిడేపల్లి మండలం, సూర్యాపేట జిల్లా,
ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ పోలీసు శాఖ విధులు, నేర పరిశోధన, నేరస్థులను గుర్తించే పద్ధతులు, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను ఛేదించే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ, ఫింగర్‌ప్రింట్ పరికరాల పనితీరు, నేరస్థుల డేటాబేస్ నిర్వహణతో పాటు మహిళలు, విద్యార్థులు, బాలల రక్షణలో పోలీసుల పాత్రను వివరించారు. ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎస్ఐ సూచించారు. అమరవీరుల త్యాగాలకు ఘన నివాళులు అర్పించాలని, వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. పోలీసుల విధులు, త్యాగాలు, ప్రజల భద్రత కోసం వారు చేస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

- పోలీసుల విధులు, నేర పరిశోధనపై విద్యార్థులకు అవగాహన

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల ఛేదనపై ఎస్ఐ మోహన్ వివరణ



చిలుకూరు మండలం, సూర్యాపేట జిల్లా,
ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా చిలుకూరు పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ ఎస్ఐ మోహన్ పోలీసు శాఖ విధులు, నేర పరిశోధన, నేరస్థులను గుర్తించే పద్ధతులు, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను ఛేదించే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ, ఫింగర్‌ప్రింట్ పరికరాల పనితీరు, నేరస్థుల డేటాబేస్ నిర్వహణతో పాటు మహిళలు, విద్యార్థులు, బాలల రక్షణలో పోలీసుల పాత్రను వివరించారు. ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎస్ఐ సూచించారు. దేశం, ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించాలని, పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోలీసుల విధులు, త్యాగాలు, ప్రజల భద్రత కోసం వారు అందిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ అక్రమాలపై కలెక్టర్ కొరడా..

ముగ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్!

– హుజూర్‌నగర్‌లో భూముల లావాదేవీల్లో అవకతవకల ఆరోపణలు.. కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సంచలన చర్యలు!

– ఎన్ఎస్పీ కాలువ భూములు, భూ పరిమితి చట్టం భూముల వ్యవహారంలో కఠిన నిర్ణయం.. బాధ్యులపై క్రిమినల్ ఫిర్యాదు!



హుజూర్‌నగర్, అక్టోబర్ 24, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో భూముల లావాదేవీలకు సంబంధించిన అవకతవకల ఆరోపణలపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కఠిన చర్యలు చేపట్టారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, భూ రికార్డుల పరిశీలనలో లోపాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైన నేపథ్యంలో హుజూర్‌నగర్ తహసీల్దార్ బండ కవిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కాశీం షరీఫ్, గ్రామ పాలన అధికారి ఎస్.కె. జానీ పాషాలను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. శాఖాపరమైన విచారణ పెండింగ్‌లో ఉండగానే ఈ చర్యలు తీసుకోవడం రెవెన్యూ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హుజూర్‌నగర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 458, 281లో భూముల లావాదేవీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారని అందిన సమాచారం. హుజూర్‌నగర్ ఆర్డీవో సమర్పించిన నివేదిక ఆధారంగా జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాగునీటి కాలువలకు సంబంధించిన భూములు, భూ పరిమితి చట్టం పరిధిలోని భూముల విషయంలో పాత రెవెన్యూ రికార్డులు, గతంలో జరిగిన విచారణలు, న్యాయస్థానాల ఉత్తర్వులను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే లావాదేవీలు నిర్వహించినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే రికార్డులను సమగ్రంగా పరిశీలించలేదనే అంశం విచారణలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. భూముల వాస్తవ స్థితి, భూ పరిమితి చట్టానికి సంబంధించిన వివరాలు, ఎన్ఎస్పీ కాలువ భూముల రికార్డులను సరిగా పరిశీలించకుండా ధ్రువీకరణ నివేదికలు సమర్పించారనే ఆరోపణలపై అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ భూముల బదలాయింపు వ్యవహారంలో తప్పుడు డిక్లరేషన్లు సమర్పించారనే ఆరోపణలపైనా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు క్రిమినల్ ఫిర్యాదు చేసినట్లు అందిన సమాచారం పేర్కొంటోంది. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించిన తుది నిర్ధారణ శాఖాపరమైన, చట్టపరమైన విచారణలో తేలాల్సి ఉంది. ప్రభుత్వ భూములు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూముల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసినట్లు సమాచారం. భూ పరిమితి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం లేదా అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామంతో హుజూర్‌నగర్ రెవెన్యూ శాఖలో భూ లావాదేవీల రికార్డుల పరిశీలన, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అధికారుల బాధ్యతల నిర్వహణపై చర్చ మొదలైంది. భూముల వ్యవహారంలో వాస్తవాలు పూర్తిస్థాయిలో వెలుగులోకి రావాలంటే సమగ్ర విచారణతో పాటు సంబంధిత రికార్డుల పరిశీలన కీలకం కానుంది.

పాలకవీడు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

- పోలీసుల విధులు, నేర పరిశోధనపై విద్యార్థులకు అవగాహన

- పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్ఐ కోటేష్



పాలకవీడు,అక్టోబర్ 24, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పాలకవీడు పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కోటేష్ పోలీస్ శాఖ విధులు, నేర పరిశోధన, నేరస్థులను గుర్తించే పద్ధతులు, నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ, ఫింగర్‌ప్రింట్ పరికరాల పనితీరు, నేరస్థుల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలను వివరించారు. మహిళలు, విద్యార్థులు, బాలల రక్షణలో పోలీస్ శాఖ పోషిస్తున్న పాత్రను తెలియజేస్తూ, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కేసులను త్వరితగతిన ఛేదించేందుకు పోలీసులు అనుసరిస్తున్న విధానాలను వివరించారు. ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎస్ఐ కోటేష్ సూచించారు. దేశం, ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించాలని, సంస్మరణ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీసుల విధులు, త్యాగాలు, ప్రజల భద్రతలో వారి పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ బీఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు..

ఎవరికి వారే కింగ్!

- బీసీ వర్సెస్ రెడ్డి చర్చతో వేడెక్కుతున్న రాజకీయం.. రెండు వర్గాల మధ్య అంతర్గత కలహాలా?

- పార్టీకి ఇన్‌చార్జి ఎవరో తేలని పరిస్థితి.. నాయకుల పోరుతో బీఆర్ఎస్‌కు రాజకీయ సవాలు!



హుజూర్ నగర్ నియోజకవర్గం, అక్టోబర్ 24,ప్రజా న్యూస్ నెట్ వర్క్,షేక్.అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధి :

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత రాజకీయాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతున్నాయి. పార్టీలో రెండు వర్గాలు ఏర్పడ్డాయనే ప్రచారం, నాయకుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోందనే చర్చ స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒకవైపు రెడ్డి సామాజిక వర్గ నాయకుల ప్రాధాన్యత, మరోవైపు బీసీ నాయకుల పాత్రపై చర్చ సాగుతుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. నియోజకవర్గానికి పార్టీ ఇన్‌చార్జి ఎవరనే అంశంపై స్పష్టత లేదనే ప్రచారంతో పాటు, తమకే బాధ్యతలు దక్కుతాయనే ఆశతో కొందరు నాయకులు వ్యవహరిస్తున్నారనే చర్చ కూడా వినిపిస్తోంది. ఇటీవల పార్టీలో చేరిన కొందరు నాయకులు సైతం తమ ప్రాధాన్యతను చాటుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం కార్యకర్తల్లో చర్చకు దారితీస్తోంది. అయితే, ఈ పరిణామాలపై సంబంధిత నాయకుల అధికారిక స్పందన రావాల్సి ఉంది. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో నాయకుల మధ్య విభేదాలు పెరిగితే, క్షేత్రస్థాయి కార్యకర్తల్లో అయోమయం ఏర్పడటంతో పాటు పార్టీ ప్రతిష్ఠపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా సామాజిక వర్గాల పేర్లతో విభేదాలు పెరుగుతున్నాయనే ప్రచారం నిజమైతే, దానిపై పార్టీ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇతర పార్టీలపై విమర్శలు చేసే ముందు సొంత పార్టీలో ఐక్యత, సమన్వయం, క్రమశిక్షణను బలోపేతం చేసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరికి వారే ఆధిపత్యం కోసం ప్రయత్నించడం కంటే, కార్యకర్తలను ఒక్కతాటిపైకి తీసుకురావడం, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే నాయకుల ప్రధాన బాధ్యతగా ఉండాలి. నియోజకవర్గానికి ఇన్‌చార్జిని ఎప్పుడు నియమిస్తారు? నాయకుల మధ్య సమన్వయం కుదురుతుందా? పార్టీ అధిష్ఠానం జోక్యం చేసుకుని బాధ్యతలపై స్పష్టత ఇస్తుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. అంతర్గత విభేదాలకు సకాలంలో ముగింపు పలకకపోతే పార్టీకి రాజకీయంగా ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందనే హెచ్చరికలను నాయకత్వం తేలిగ్గా తీసుకోకూడదు. వ్యక్తిగత ఆధిపత్యం కంటే పార్టీ ఐక్యతకే ప్రాధాన్యత ఇచ్చి, వర్గాల మధ్య సమన్వయం సాధించడం అత్యవసరం. హుజూర్‌నగర్ బీఆర్ఎస్‌లో నాయకులు కలిసికట్టుగా ముందుకు సాగుతారా, లేక ఆధిపత్య పోరు కొనసాగుతుందా అన్నది రానున్న రోజుల్లో తేలాల్సి ఉంది.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి మారయ్యకు మండల కాంగ్రెస్ నేతల పరామర్శ..ఆర్థిక సాయం అందజేత.

త్రిపురారం మండలం అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ రిపోర్టర్ గాసిరాశీ

ప్రమాదవశాత్తు కిందపడటంతో గాయపడి,సర్జరీ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి మారయ్య ను స్థానిక నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.



ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం మారయ్యకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆల్లంపల్లి జానయ్య తో కలసి మాజీ యం.పి.పి గౌరవ సలహాదారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ గార్లు రూ.10000/- (పదివేల రూపాయల) ఆర్థిక సాయం అందించారు.మారయ్య త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమం ద్వారా మండల కాంగ్రెస్ నాయకులు తమ ఐక్యతను,మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో... స్థానిక సర్పంచ్ ,స్థానిక నాయకులు ,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన

- వృథాగా వెళ్తున్న నీటిని, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు





ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 24 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

మేడిగడ్డ బ్యారేజీ వద్ద ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని, వృథాగా వెళ్తున్న నీటిని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారితో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శ్రీ సుధీర్ రెడ్డి గారు, శ్రీ కృష్ణారావు గారు, శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, శ్రీ వివేకానంద గౌడ్ గారు, మాజీ ఎమ్మెల్యే శ్రీ గంద్ర వెంకటరమణారెడ్డి గారు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను, నీటి ప్రవాహాన్ని, వృథాగా వెళ్తున్న నీటిని వారు నిశితంగా పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజాధనంతో నిర్మించిన భారీ సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి, వాటి నిర్వహణ, నీటి వనరుల వినియోగం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం

ఈ పర్యటనలో ప్రధాన అంశంగా నిలిచింది.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి అవసరాలు, తాగునీటి సరఫరా, రైతుల జీవనోపాధి వంటి అంశాలకు సాగునీటి ప్రాజెక్టులు ఎంతో కీలకమైనవి. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులు ఆశించిన ప్రయోజనాలను అందించాలంటే వాటి నిర్మాణ నాణ్యత, నిర్వహణ, భద్రత, నీటి నిల్వ సామర్థ్యం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం.నీరు వృథాగా వెళ్లకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా వినియోగించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అవసరమైన సమయంలో నీరు అందడం, వ్యవసాయ ఉత్పత్తి పెరగడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం ఎంతో ముఖ్యమైన అంశాలు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద వృథాగా వెళ్తున్న నీటిని, ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణ, సమర్థ వినియోగం, సాగునీటి ప్రయోజనాలపై మరోసారి దృష్టి కేంద్రీకృతమైంది. ప్రాజెక్టు పరిస్థితిపై సమగ్ర సాంకేతిక పరిశీలన జరిపి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు చేపట్టడం అవసరమనే అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రజాధనంతో నిర్మించిన భారీ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, వాటి భద్రత, నిర్వహణ, నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

తుని అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి - యనమల దివ్య

- పొత్తు ధర్మాన్ని పాటించాలని శ్రేణులకు యనమల దివ్య పిలుపు..

- రూ.57 కోట్లతో అభివృద్ధి పనులు, మరో రూ.141 కోట్ల పనులు సిద్ధం





తుని, అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:

తుని మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ యనమల దివ్య తెలిపారు. ఇప్పటివరకు రూ.57 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ.141 కోట్ల విలువైన పనులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తికావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని ఆమె పిలుపునిచ్చారు.

తుని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యనమల దివ్య కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, జనసేన నాయకుడు తోట సుధీర్‌లతో కలిసి చైర్మన్ అభ్యర్థి శరకణం శ్రీలతతో పాటు 8, 10వ వార్డుల అభ్యర్థులు దంతులూరి ప్రశాంతి, కర్రి లక్ష్మీ చంద్రకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. అంతకుముందు తుని కూటమి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార వ్యూహంపై యనమల దివ్య మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, జనసేన నాయకులు తోట సుధీర్, చోడిశెట్టి గణేష్, చోడిశెట్టి త్రిమూర్తి స్వామి తదితరులతో చర్చించారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి శరకణం శ్రీలత, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, సీనియర్ నేత మోతుకూరి వెంకటేష్ తదితరులతో కలిసి కూటమి వార్డు అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'చెప్పాం... చేస్తున్నాం' పోస్టర్‌ను యనమల దివ్య ఆవిష్కరించారు. ఇదే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

పొత్తు ధర్మాన్ని పాటిస్తూ అభ్యర్థులు ఎవరైనా కూటమి విజయానికి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తన రెండేళ్ల పాలనలో ఎలాంటి వివక్ష లేకుండా అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, పక్కా డ్రైన్లు ఏర్పాటు చేశామని, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచామని యనమల దివ్య వివరించారు. అవసరాలకు అనుగుణంగా శ్మశానవాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తునిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని, వాటిలో భాగంగా ఇప్పటికే రూ.57 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. మరో రూ.141 కోట్లతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, చేపట్టిన పనులన్నీ పూర్తికావాలంటే కూటమి అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందని యనమల దివ్య అన్నారు.

కూటమి శ్రేణులంతా పొత్తు ధర్మాన్ని పాటించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, సీనియర్ నేతలు మోతుకూరి వెంకటేష్, తాత బాబు, జనసేన నాయకులు చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, చోడిశెట్టి గణేష్, కుక్కడపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

దామెర గ్రామంలో బీజేపీ సంస్థాగత బలోపేతానికి కీలక అడుగు

బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి, చేరికల కమిటీ సభ్యుల ఎంపిక

ఎల్కతుర్తి అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ బొంకూరి కార్తీక్:



దామెర గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి మరియు చేరికల కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామస్థాయిలో పార్టీ సంస్థగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, బూతు స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయడం వంటి అంశాలపై బైకులు కార్యకర్తలు దృష్టి సారించాలి. కార్యకర్తల భాగస్వామ్యంతో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుదాం అన్నారు.దామెర గ్రామంలోని ఐదు బూత్‌లకు అధ్యక్షులుగా ఎంపిక చేసినారు. బూత్ నెంబర్ 308, మద్దవేనా అనిల్ 309,కొమ్మిడి లచ్చిరెడ్డి 310,పాండ్రల రాజయ్య 311,గొర్రె ప్రవీణ్ 312,చల్ల రవీందర్ రెడ్డి శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఠాకూర్ శంసింగ్ చేరికల కమిటీ సభ్యులు సాతూరి ప్రభాకర్ ఎంపిక చేసినారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చిత్రాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు అంబిర్ శ్రీనివాస్, మాజీ బూత్ అధ్యక్షులు అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగులపహాడ్‌లో పట్టపగలే ఇంట్లో చోరీ

- పెన్షన్ కోసం వెళ్లిన మహిళ ఇంట్లో బంగారం, నగదు అపహరణ

- రెండు తులాల బంగారు గాజులు, రూ.10 వేల నగదు మాయం

పెన్ పహాడ్ మండలం, సూర్యాపేట జిల్లా, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్:



దుబ్బగూడెం గ్రామానికి చెందిన నంద్యాల లింగమ్మ (55) ఇంట్లో గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. అక్టోబర్ 23న ఉదయం 10 గంటలకు ఇంటికి తాళం వేసి పెన్షన్ తీసుకునేందుకు వెళ్లిన ఆమె మధ్యాహ్నం 12.30 గంటలకు తిరిగి వచ్చి చూడగా, ఇంటి వెనుక తలుపు తెరిచి ఉంది. బీరువాలో భద్రపరిచిన రెండు తులాల బంగారు గాజులు, రూ.10 వేల నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కె. సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తుని మారుతి లాడ్జిలో పేకాట.. 19 మంది అరెస్ట్

- రూ.1,24,150 నగదు, 18 సెల్‌ఫోన్లు, మారుతి కారు స్వాధీనం..

- లాడ్జి యజమానులు, మేనేజర్ పాత్రపైనా దర్యాప్తు

తుని, అక్టోబర్ 24 ప్రజా న్యూస్ నెట్‌వర్క్:



తుని పట్టణంలోని వీర్రాజు థియేటర్ సమీపంలో ఉన్న మారుతి లాడ్జిపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. లాడ్జిలోని రెండు గదుల్లో పేకాట నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి రూ.1,24,150 నగదు, 18 సెల్‌ఫోన్లు, ఒక మారుతి కారును స్వాధీనం చేసుకున్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ దాడి నిర్వహించారు. పేకాట, కోడిపందాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ రాతపూర్వక ఉత్తర్వులు జారీ చేయగా, తుని పట్టణ సీఐ గీతా రామకృష్ణకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు చర్యలు చేపట్టారు. తుని పట్టణ ఎస్ఐ జె. విజయబాబు తన సిబ్బందితో కలిసి మారుతి లాడ్జిపై దాడి చేసి పేకాట ఆడుతున్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంలో లాడ్జి యజమానులు, మేనేజర్‌కు ఏమైనా సంబంధం ఉందా అనే అంశంపైనా సమగ్ర దర్యాప్తు చేపట్టి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తుని పట్టణ పోలీసులు తెలిపారు. పేకాట, కోడిపందాలు తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన ప్రజలు పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

బొత్స సత్యనారాయణకు షాక్..

బొత్స చైతన్య నామినేషన్ తిరస్కరణ

వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబానికి జిల్లా పరిషత్ ఎన్నికల్లో తొలి ఎదురుదెబ్బ తగిలింది. పూసపాటిరేగ మండలం జడ్పీటీసీ స్థానానికి వైసీపీ తరఫున నామినేషన్ దాఖలు చేసిన బొత్స సత్యనారాయణ సోదరుడి కుమారుడు బొత్స చైతన్య నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈరోజు తిరస్కరించారు. నామినేషన్ల పరిశీలన సందర్భంగా, బొత్స చైతన్య అర్హతపై జనసేన జడ్పీటీసీ అభ్యర్థి కోట్ల రేవతి రాతపూర్వకంగా అభ్యంతరం తెలిపారు. చైతన్యకు విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 41వ వార్డులో ఓటు హక్కు ఉందని, ఆయన స్థానికేతరుడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుతో పాటు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, చైతన్య నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు.రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, పార్టీ న్యాయవాదులు వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి అప్పీల్ చేశారు. ఈ అప్పీల్‌పై కలెక్టర్ తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. ఒకవేళ ఈ తిరస్కరణ ఖరారైతే, పూసపాటిరేగ జడ్పీటీసీ బరిలో వైసీపీకి అభ్యర్థి లేకుండా పోయే అవకాశం ఉంది.